ఆ పాత పడక కుర్చీలో కళ్ళు మూసుకుని వెనక్కి జార్లపడి ఏదో ఆలోచిస్తున్నారు అవధానిగారు. అరవై ఏళ్ళు మీద పడిన ఆ శరీరం గాలి తీసేసిన బెలూన్లా వుంది. కనురెప్పల క్రింద వున్నాయి కనుక అవి కళ్ళు అనుకోవాలి తప్ప జీవంలేని కారణంగా ఆ గాజు కళ్ళు కళ్ళలా తోచవు. చెరుకుగడలా సన్నగా వుండే వ్యక్తి. గీసుకోని ఆయన గడ్డం వయసు పదిరోజులు... ఆయన గుండెల్లో సుడిగుండాలు తిరుగుతున్నాయి.



చాగంటి అరుణ

# సర్పదృష్టులు

"నాన్నా... కాఫీ..." అంటూ వచ్చింది ఆయన కూతురు సుజాత. ఇరవై ఏళ్ళ వయసుది.

అవధానిగారు వినిపించుకోలేదు. ఆయన్ని మరొకసారి పిలువడానికి సంకోచించింది ఆమె. కుర్చీలో కళ్ళు మూసుకుని కూర్చుని ఏదో ఆలోచనల్లో వున్న ఆయనను ఎవ్వరూ పలుకరించరాదు. అలా చేస్తే ఆయన అగ్గిరాముడైపోతారు. సుజాతకు ఆ విషయం తెలుసు. అందుకే ఆ సంకోచం... కానీ కాఫీ చల్లారిపోతోంది. అందుకే మరొకసారి ధైర్యం చేసింది.

"నాన్నా... కాఫీ..." అంది.

అవధానిగారు కళ్ళు తెరిచి కూతురు వైపు చూశారు. మాట్లాడకుండా సుజాత అందించిన గ్లాసు తీసుకుని ఒక గుటక వేశారు.

కాఫీ చేదుగా వుంది... నుదురు చిట్లించారు.

"పంచదార లేదు తల్లీ...!" అన్నారు.

"అయిపోయింది నాన్నా! ఒకళ్ళ ఇంట్లోంచి అప్పు తీసుకురావడానికి నువ్వు ఒప్పుకోవు. అందుకే.. ఎవరినీ అడగలేదు. సాయంత్రం కొని తెస్తానా!" అంది సుజాత.

జవాబు చెప్పకుండా కాఫీ తాగసాగేరు. తన శక్తికి మించిన పని ఆయనకు చెప్తే తండ్రి అలాగే మౌనం వహిస్తాడన్న విషయం సుజాతకు తెలియనిది కాదు. అందుకే మాట్లాడకుండా లోపలకు వెళ్ళిపోయింది.

ఖాళీ గ్లాసు నేల మీద పెట్టి కళ్ళుమూసుకుని మళ్ళీ ఆలోచనల్లో మునిగిపోయారు ఆయన. ఆయనకు మార్కండేయుడు గుర్తు వచ్చాడు.

అతనుఎవరో కాదు... అవధానిగారి ఏకైక పుత్ర రత్నం...

కోపంగా పళ్ళు నూరుకున్నారు.

ఆయన కళ్ళ ముందు గతం మెదిలింది.

* * *

అవధానిగారు ఎలిమెంటరీ స్కూలు టీచరుగా పనిచేసి రిటైరు అయ్యారు. ఎందరో విద్యార్థుల భావి జీవితాలకి పునాదులు వేశారు గానీ తన జీవితానికి మాత్రం గట్టి పునాది వేసుకోలేకపోయారు. వచ్చే జీతం అంతంత మాత్రం.. అది కూడా ప్రతి నెలా రాదు. అయినా శాంతమూర్తి వంటి తన భార్య శాంత సహకారంతో సంసారం నెట్టుకు వచ్చారు. ఆయనకు ఒక కొడుకు. ఒక కూతురు.

ఆయన రిటైరు కావడానికి మూడు సంవత్సరాల ముందర శాంతమ్మగారు జబ్బు పడ్డారు. ఆ జబ్బు డబ్బున్న వాళ్ళకు రావల్సిన జబ్బు. ఎన్నో రకాల మందులు ఇప్పించారు శక్తికి మించిన ఖర్చు చేసి... కానీ భగవంతుడు చిన్న చూపు చూడటంవల్ల శాంతమ్మ మరణించింది. ఆమె వైద్యం కోసం చేసిన అప్పు భూతంలా నిలిచి ఆయన్ని భయపెట్టింది. సరిగ్గా అప్పుడే మార్కండేయుడు చదువు పూర్తిచేశాడు. ఉద్యోగాల వేటలో పడ్డాడు.

అవధానిగారు రిటైరు అవుతున్న సమయంలో మార్కండేయుడుకి ఉద్యోగం వచ్చింది. ఆయన సంతోషానికి అవధులు లేకపోయాయి. తనకు ఏ సమస్యలూ లేవనీ, కూతురి పెళ్ళి ఒక్కటే బాధ్యత అనీ అది కొడుకు తీసుకుంటాడనీ సంబరపడ్డాడు. కొన్ని కారణాల వల్ల అవధానిగారు చాలా ఆలస్యంగా పెళ్ళి చేసుకున్నారు. లేకపోతే రిటైరు అయ్యే సమయానికి మనవల్ని ఎత్తుకోవలసిన మాట.

మార్కండేయుడు ఒక రోజు అవధానిగారి ముందు బాంబు పేల్చాడు.

అతను పంకజం అనే అమ్మాయిని ప్రేమించాడట.... పెళ్ళి చేసుకుంటాడట.

వయసులో వున్న కుర్రవాడు ప్రేమలో పడటం... ఆ పిల్లను పెళ్ళి చేసుకోవాలని వాంఛించడం తప్పు కాదు. అందుకే ముందు అవధానిగారు అభ్యంతరం చెప్పలేదు. కానీ... కానీ... ఆ పిల్ల కులం తెలిసిన తరువాత కార్తీక మాసపు చలిలో ప్రాతః కాలం గోదావరిలో స్నానం చేసిన వాడిలా వణికిపోయారు.

అవధానిగారికి కొన్ని పట్టింపులు ఉన్నాయి. ఆ పట్టింపు నెగ్గాలన్న పంతంవుంది. అది ఛాందసం అని బయటివాళ్ళు కొందరు కొట్టి పడెయ్యొచ్చు గానీ ఆయన పాలిట ఆ నియమాలు ఆచరణయోగ్యాలే. మడి, తడి అనే వాటికి, పూజా పునస్కారాలకీ, ఆహారవ్యవహారాలకీ కట్టుబడిన ఆయన కొడుకు నిర్ణయాన్ని అంగీకరించలేకపోయారు. ఆ విషయమే చెప్పాడు కొడుకుతో. కానీ మార్కండేయుడు కూడా తను పట్టిన కుందేలుకి మూడేకాళ్ళు అని కూర్చున్నాడు. మాటా, మాటా పెరిగింది. ఎడముఖం, పెడముఖం అయ్యారు. పంకజాన్ని పెళ్ళి చేసుకుతీరతానని కొడుకు పట్టు.. అలా చేస్తే కొడుకుగా తన ఇంట్లో స్థానం లేదని తండ్రి పట్టు.

"మీరు నన్ను దూరం చేసుకున్నా, పంకజాన్ని నేను దూరం చేసుకోలేను..." అన్నాడు మార్కండేయుడు. పుట్టినప్పటి నుంచీ తనతో పెంచుకున్న అనుబంధం కన్నా ఈ కొద్దిరోజుల్లో వాడు ఆమెతో పెంచుకున్న అనుబంధమే గొప్పదని మార్కండేయుడు అన్నందుకు మొదలు నరికిన చెట్టులా కూలిపోయేరు అవధానిగారు.

పంకజాన్ని గుళ్ళో పెళ్ళి చేసుకున్నాడు మార్కండేయుడు.

దాంతో తండ్రీ కొడుకుల బంధం తెగిపోయింది.

రిటైరు అయిన కారణంగా అవధానిగారు ఆర్థికంగా బలహీనపడిపోయారు.

వయసు మీద పడినందుకు శారీరకంగా, కొడుకు తనను లక్ష్యపెట్టనందుకు మానసికంగా కూడా బలహీనపడ్డారు.

ఆర్థికంగా తండ్రిని ఆదుకుందుకు మార్కండేయుడు సిద్ధంగా వున్నాడు. కానీ తండ్రి ఆ సహాయం అందుకుందుకు సిద్ధంగా లేకపోవడంతో విచారించాడు.

ఖాళీగా కూర్చున్నందువల్ల ఏమీ తోచటం లేదు కనుకా, ఆర్థికంగా కూడా కొంచెం బలం పుంజుకోవచ్చు కనుకా ఆయన ఏదైనా పని చెయ్యాలని నిర్ణయించుకున్నారు. అందుకే తనకు తెలిసిన వాళ్ళ దగ్గరకు వెళ్ళి ఏదైనా పని ఇయ్యమని కోరేరు.

కొంచెం చనువు వున్న వాళ్ళు ఆయనతో అన్నారు—

"మాష్టారూ! మీరు అన్యథా భావించకండి. ఈ వ

> తండ్రితో వాదించడం అనవసరం అనుకుని లోపలికి వెళ్ళిపోయింది సుజాత. చెయ్యడానికి పని దొరకలేదు. కొడుకు చేస్తానన్న సహాయం ఒప్పుకోలేదు. తిండి తిప్పలు మరిచి ఆ పాత పడక కుర్చీలో పడుకుని వుండిపోతారు.

యసులో ఎందుకొచ్చిన తాపత్రయం! కష్టపడినంత కాలం కష్టపడ్డారు. హాయిగా కూర్చోవలసిన వయసు. మంచి ఉద్యోగంలో వున్న కొడుకు వుండగా అనవసరమైన పంతాలకు ఎందుకు పోతారు, హాయిగా అతని దగ్గరకు వెళ్ళిపోండి. మీకు ఏ లోటూ లేకుండా చూసుకుంటాడు..."

అవధానిగారి ముఖం పండు టమోటాలా మారింది.

గట్టిగా జవాబు చెప్పాలని అనుకునీ కూడా ఎందుకో మాట్లాడలేదు.

ఆయన అక్కడ నుంచి కదిలారు.

*       *       *

"అన్నయ్యా... నువ్వా... రా" అంది సంతోషంతో సుజాత.

మార్కండేయుడు లోపలకు వెళ్ళాడు.

"ఎలా ఉన్నారమ్మా మీరు!"

"బాగానే వున్నాంరా.."

"నాన్నగారిని ఎదిరించినందుకు నువ్వు కూడా నన్ను తిట్టుకుంటున్నావు కదూ? మీకు ఎవ్వరికీ తెలియని విషయం ఒకటి వుంది చెల్లీ. అది ఎవ్వరికీ చెప్పుకోలేకపోయాను. ప్రేమ మైకంలో పెళ్ళికి ముందే పంకజంతో తప్పు చేశాను. అందుకే ఆమెకు అన్యాయం చెయ్యకూడదని నాన్నను కూడా ఎదిరించాను. పంకజంతో ఆ తప్పు జరిగి వుండకపోతే. సమాధానపడి నాన్నను ఎదిరించి వుండేవాడిని కాదు. ఈ విషయం నాన్నకు తెలిస్తే ఆయన మనస్ఫూర్తిగా ఈ పెళ్ళికి అంగీకరించి వుండేవాడు. కానీ పంకజం ఈ విషయం బయటపెట్టవద్దని కోరింది. అందుకే ఇలా జరిగింది..." అన్నాడు మార్కండేయుడు బాధగా.


"అన్నయ్యా...!" అంది ఆశ్చర్యంగా సుజాత.

"అవునమ్మా... నేను అబద్ధం చెప్పటం లేదు"

"అన్నయ్యా! నాన్నను ఎదిరించినందుకు నిజానికి నీ మీద కొంచెం కోపంగా వుండేది. కానీ.. కానీ.. ఈ రోజు నిన్ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. సాటి ఆడదానికి న్యాయం చేశావన్న సత్యం నిన్ను మరింత గౌరవించేలా చేస్తోంది" అంది సుజాత సంతోషంగా.

మార్కండేయుడు మాట్లాడలేదు.

"ఈ విషయం నాన్నకు చెప్తే నిన్ను క్షమిస్తాడేమో?" అంది సుజాత.



"వద్దు. అందువల్ల పంకజం మీద మరింత చెడ్డ అభిప్రాయం కలుగుతుంది"

"వదినను ఒకసారి తీసుకురా"

"ఆమెకు అంత అదృష్టమా! నాన్న ఊరుకోడు. నువ్వే ఎప్పుడైనా రా..." అన్నాడు మార్కండేయుడు.

"కాఫీ తీసుకొస్తాను..." అంటూ లోపలకు వెళ్ళింది

సరిగ్గా అప్పుడే అవధానిగారు బయటనుంచి వచ్చారు. కొడుకుని చూస్తూనే ముఖం చిట్లించుకున్నారు. కొడుకుతో ఒక్కమాట మాట్లాడకుండా లోపల వున్న సుజాతను పిలిచేరు. సుజాత వచ్చింది.

"వాడు ఎందుకు వచ్చాడు?" కోపంగా అన్నారు.

అందుకు జవాబు మార్కండేయుడు చెప్పాడు.

"నిన్ను చూడవలసిన బాధ్యత నాది. పంకజం అభిప్రాయం కూడా అదే. నేను అంత తేలిగ్గా ఈ బంధం తెంచుకోలేకపోతున్నాను. అందుకే వచ్చాను"

"సుజాతా.. వాడు వెళ్ళిపోవచ్చు... నన్ను ఎవ్వరూ చూడనక్కరలేదు... " అన్నారు ఆయన సుజాతతో....

"నాన్నా..." అంది సుజాత బాధగా.

"అవును. వాడంటే నీకంత ఇష్టంగా వుంటే వాడితో నువ్వు వెళ్ళిపోవచ్చు. నేను ఒంటరిగా వుండగలను" అన్నారు అవధానిగారు దర్పంగా.

"నేను వెళ్తున్నాను సుజాతా... నాన్నను జాగ్రత్తగా చూసుకో" అంటూ వెళ్ళిపోయాడు మార్కండేయుడు.

సుజాత మౌనం వహించింది. అన్నగారిని వెళ్ళిపొమ్మనందుకు ఆమె బాధపడుతోందని అవధానిగారికి తెలుసు. కానీ ఆయన మొండితనం చాలా బలమైనది.

మరొక పావుగంట తర్వాత ప్లేటులో ఏపిల్ ముక్కల తెచ్చి తండ్రికి ఇచ్చింది సుజాత.

"ఎక్కడవి!" అడిగేరు.

సుజాత జవాబు చెప్పలేదు.

"వాడు తెచ్చాడు కదూ..." సూటిగా అడిగేరు. ఆ మాత్రం గ్రహించగలరు ఆయన.

అవునన్నట్లు తల ఊపింది సుజాత.

వెంటనే లేచి వెళ్ళి ఆ ముక్కలు పెంటకుప్పపై పోసి వచ్చారు.

"తీసుకురావడానికి వాడికి తీసుకుందుకు నీకూ సిగ్గులేకపోవచ్చు. కానీ తినడానికి మాత్రం నాకు సిగ్గు వుంది" అన్నారు ఆయన కోపంగా.

సుజాత ఏం జవాబు చెప్పలేదు.

"వాడు మళ్ళీ ఈ ఇంటికి వచ్చినా, నువ్వు వాడితో మాట్లాడినా నేను ఒప్పుకోను" కర్కశంగా అన్నారు.

"ఎందుకు నాన్నా అంతకోపం! అన్నయ్య చాలా మంచివాడు..." గొంతు పెగల్చుకుని అంది.

"నోర్ముయ్..." అరిచారు.

తండ్రితో వాదించడం అనవసరం అనుకుని లోపలికి వెళ్ళిపోయింది సుజాత.

చెయ్యడానికి పని దొరకలేదు. కొడుకు చేస్తానన్న సహాయం ఒప్పుకోలేదు. అందుకే తిండి తిప్పలు మరిచిపోయి ఆ పాత పడక కుర్చీలో పడుకుని వుండిపోతారు. ఇంట్లో సరుకులు ఉన్నాయో లేదో పట్టించుకోరు.

సుజాత ఒక్కర్తీ బిక్కు బిక్కుమంటూ వుంటుంది. ఆ ఇల్లు అతి కష్టం మీద నడుపుకుని వస్తోంది. బియ్యం లాంటి ముఖ్యమైన సరుకులు తండ్రికి తెలియకుండా కొని ఇస్తున్నాడు మార్కండేయుడు.

సుజాతకు పెళ్ళి చెయ్యాలన్న విషయం కూడా మరిచిపోయారు.

ఆ పాత పడక కుర్చీ ఆయన పాలిట మహారాజ సింహాసనం.

ఆ ఇంట్లో ఎటు చూసినా గంభీర వాతావరణం... నిశ్శబ్దం.

నీటిలో అలలలాగ ఆ నిశ్శబ్దంలో అప్పుడప్పుడు 'ఖంగు... ఖంగు' మంటూ ఆయన దగ్గు.

"నాన్నా... డాక్టరు దగ్గరకు వెళ్ళు... నీ దగ్గు చూస్తే భయం వేస్తోంది..." అంటుంది సుజాత.

కూతురు వైపు ఒకసారి చూసి మళ్ళీ కళ్ళు మూసుకుని పడుకుంటారు.

తండ్రి అనారోగ్యం గురించి బెంగ పెట్టుకుంది సుజాత. ఆడపిల్ల... అంతకంటె ఏం చెయ్యగలదు!

అవధానిగారు పైకి చెప్పుకోలేదు గానీ ఆయనకు ఈ మధ్య గుండెల్లో నొప్పిగా కూడా వుంది.

* * *

"స్నానానికి నీళ్ళు తోడాను... లేస్తావా!" అంది సుజాత వచ్చి.

ఆలోచనా సాగరంలోంచి బయటపడ్డారు అవధానిగారు. కళ్ళు తెరిచి కూతురు వైపు చూశారు. అజీవం లేని కళ్ళు ఆమెను ఎందుకో భయపెట్టాయి.

స్నానం చేస్తూ క్రింద పడిపోయారు... అంధుకు కారణం నీరసంగా వుండటం అని చెప్పారు కానీ... గుండెపోటే అది...

వైద్యం లేని గుండెపోటు జబ్బు.

కంగారుగా తండ్రిని లేపింది. ఆయన ఒళ్ళు తుడిచి భోజనం పెట్టింది.

ఆయనకు సహించలేదు. ఏదో నాలుగు మెతుకులు కొరికి విసనకర్ర పుచ్చుకుని ఆ పడక కుర్చీలో పడుకున్నారు.

తండ్రి శరీరం అస్థిపంజరంలా వుండటంతో ఆమె గుండెలు బరువెక్కాయి.

అవధానిగారికి కునుకు పట్టింది. అదే అదనుగా తండ్రి ఆరోగ్యం గురించి అన్నగారికి ఒక ఉత్తరం రాసింది. పక్కింటి కుర్రవాడిని పిలిచి మార్కండేయుడుకి ఆ ఉత్తరం ఇయ్యమని చెప్పింది.

ఆ మర్నాడు ఉదయం అవధానిగారి దగ్గరకు ఒక యువకుడు వచ్చేడు.

"నమస్కారమండీ..." అన్నాడు.

అవధానిగారు అతన్ని తేరిపార చూశారు. పాతిక సంవత్సరాల వయసువుంటుంది. కడిగిన ముత్యంలా వున్నాడు. మంచి పెర్సనాలిటీ... మాయని చిరునవ్వు...

"ఎవరు కావాలి!" అడిగారు అవధానిగారు. ఆ స్వరం నూతిలోంచి వచ్చినట్లుంది.

"మీరే... నన్ను గుర్తించలేదు కదూ..." అన్నాడు అతను.

అవధానిగారు ఆలోచించారు కానీ గుర్తురాలేదు.

"నేను ఆచారిగారి అబ్బాయిని... కోదండపాణిని..." అన్నాడు అతను.

"ఆచారా!" గుర్తు చేసుకుందుకు ప్రయత్నించారు.

"అవును లెండి... ఎప్పటి మాట... పదిహేను సంవత్సరాల క్రితం... మీరు రాజోలులో ఉన్నప్పుడు మీ ఇంటి పక్క మీ స్నేహితుడు ఆచారిగారు వుండేవారు. నాకు మీ ముఖం బాగా గుర్తు వుంది. పెద్దవారు అవుతున్నారు కదా... జ్ఞాపకశక్తి తగ్గిపోయి వుంటుంది" అన్నాడు కోదండపాణి.

"ఆ అవునవును... కూర్చో" అన్నారు అవధానిగారు కుర్చీ చూపిస్తూ.

నిజానికి తను రాజోలులో వున్నమాట వాస్తవమే అయినా... ఈ ఆచారి ఎవరో గుర్తులేదు. ఆ పేరుగల స్నేహితుడు వుండే వుంటాడు. లేకపోతే ఆ ఆచారి కొడుకునని చెప్పుకుంటూ ఇతను ఎందుకు వస్తాడు!"

కోదండపాణి కూర్చున్నాడు.

"నాన్నగారు బాగున్నారా!" అడిగేరు అవధానిగారు.

"లేదండీ... రెండు నెలల క్రితం ఆయన పోయారు... నేను ఈ ఊళ్ళోనే డాక్టర్‌గా రెండుసంవత్సరాలుగా వుంటున్నాను. ఆయన పోయిన తరువాత ఆయన డైరీలో మీ చిరునామా చూశాను. అందుకే వెతుక్కుంటూ వచ్చాను. మిమ్మల్ని చూస్తే నాన్నగారిని చూసిన అనుభూతి కలుగుతోంది" అన్నాడు కోదండపాణి.

"అరెరె... వాడు పోయాడా!" అన్నారు అవధానిగారు ఆచారిని తలుచుకుంటూ ఆ ఆచారి గుర్తులేకపోయినా.




ఊపిరి

జనాభా పెరుగుదల గురించి చెబుతున్నాడు కుటుంబ నియంత్రణ అధికారి.

"జనాభా పెరుగుదల ఎంత వేగంగా వుందంటే నేను వూపిరి పీల్చి వదిలేసరికి ఇద్దరు పుడుతున్నారు" అన్నాడు అధికారి.

"అయితే మీరు వూపిరి పీల్చడం మానేయండి" ప్రేక్షకుల్లోంచి అరిచారో వ్యక్తి.

—పి. రమేష్‌బాబు (హైదరాబాద్)



## ట్రాఫిక్

ట్రాఫిక్ ఎక్కువయిన నగరంలో రోడ్డు దాటడానికి ప్రయత్నిస్తున్నాడు సుబ్బారావు. చాలాసేపు అయినా ట్రాఫిక్ తగ్గటంలేదు. అప్పుడు వెంటనే ప్రక్కనున్నతనితో.

"అబ్బ. వెధవ ట్రాఫిక్ చూడండి ఎలా వుందో. ఇది దాటడం ఎలాగో అర్థం కావడంలేదు" అన్నాడు.

"మాయిల్లు రోడ్డుకి అటు వైపునుంది. వారం రోజులయింది. మా యింటి కెళ్ళాలని ప్రయత్నిస్తున్నాను" నీరసంగా చెప్పాడు ఆ వ్యక్తి.

—పి. రమేష్‌బాబు(హైదరాబాద్)

"మీకొక అబ్బాయి... ఒక అమ్మాయి కాబోలు"

"అవును"

"మీ ఆరోగ్యం బాగుంటోందా!"

"ఏం బాగులే నాయనా.. పెద్దతనం మీద పడింది. ఏదో అనారోగ్యం..."

"మీరు నా మాట కాదనకూడదు. నేను మీకు వైద్యం చేస్తాను" అన్నాడు కోదండపాణి.

ఆ మాటలు పట్టించుకోనట్టుగా అవధానిగారు అన్నారు.

"మీ నాన్నగారి దగ్గర నా చిరునామా వుంటే ఒక్కసారి కూడా ఉత్తరం ఎందుకు రాయలేదు. రాజోలు విడిచి వచ్చాక ఇక్కడే వుండిపోయాను ఇరవై సంవత్సరాలుగా... కనుక ఆ చిరునామా రైటే..."

"అదీ... అదీ... ఆ డైరీ చాలా పాతది.. దాన్ని నాన్నగారు బహుశా పోగొట్టుకుని వుంటారు. అందుకే చిరునామా గుర్తులేక వుత్తరం రాసి వుండరు. ఆయన పోయేకా ఇల్లు ఖాళీ చేస్తుంటే ఒక మూల దొరికింది ఆ డైరీ. దాన్ని చదివితే మీరు ఆయన స్నేహితులని తెలిసింది. నేను ఉంటున్నది ఈ ఊర్లోనే కదా అని మిమ్మల్ని చూడడానికి వచ్చాను. నాన్నగారి స్నేహితులైన మీరు నాకు కూడా పూజ్యనీయులే కదా..." అన్నాడు కోదండపాణి.

"కోదండపాణీ! నిన్ను చూస్తుంటే నాకు చాలా ముచ్చటగా వుందోయ్. ఈ రోజుల్లో నీలాంటి వాళ్ళు చాలా అరుదు" అన్నాడు ఆయన అతనివంక సాభిప్రాయంగా చూస్తూ.

ఆ పొగడ్తకు కోదండపాణి పొంగిపోలేదు.

"సుజాతా!" అంటూ లోపలకు చూస్తూ పిలిచారు ఆయన.

సుజాత వచ్చి కొత్త వ్యక్తిని చూసి గుమ్మం దగ్గరే ఆగిపోయింది.

"రామ్మా... ఫరవాలేదు. ఇతను నా స్నేహితుడి కొడుకు" అంటూ కోదండపాణిని పరిచయం చేశారు.

కోదండపాణి ఆమెకు నమస్కరించాడు.

సుజాత సిగ్గుపడిపోయింది. తలవంచుకునే "నమస్తే" అంది.

"ఆ విషయంలో మీరు ఏం మాట్లాడలేదు" అన్నాడు కోదండపాణి.

"ఏ విషయం!"

"అదే... నేను మీకు వైద్యం చేస్తాను. అందుకు ఒక్క పైసా కూడా పుచ్చుకోను. నా తండ్రికి వైద్యం చేశాననుకుంటాను" అన్నాడు.

అవధానిగారు మాట్లాడలేదు.

అక్కడే వున్న సుజాతలో ఆశ్చర్యంతోపాటు ఆనందం కూడా కలిగింది.

"నిజంగా మీరు... మీరు భగవత్స్వరూపులు.." అంది.

చిరునవ్వు నవ్వేడు కోదండపాణి.

"అంతమాట అనకండి. మానవసేవ మా డాక్టర్ల ధర్మం..." అన్నాడు.

"అలా ఎంత మంది డాక్టర్లు అనుకుంటారు! డబ్బు జేబులో పడనిదే పేషంటు చెయ్యి ముట్టుకోరు కొందరు" అంది సుజాత.

"అది బయటి వాళ్ళ విషయంలో. కానీ మీరంతా నాకు కావలసినవారు" అన్నాడు.

అవధానిగారు మాత్రం గొంతు విప్పలేదు.

"మీరు మొహమాట పడుతున్నారు కదూ!" అన్నాడు కోదండపాణి.

"ఒప్పుకో నాన్నా?" అంది సుజాత బతిమాలుతూ

కూతురు ముఖంలోకి చూశారు ఆయన. ఆమె కళ్ళు ఆయన్ని అర్థించాయి.

"సరే..." అన్నారు అవధానిగారు.

కోదండపాణి సంతోషించాడు.

"అమ్మా? ఇతనికి కొంచెం కాఫీ ఇయ్యమ్మా?" అన్నారు.

"కాఫీపొడి... లేదునాన్నా... " అంది సుజాత సిగ్గుపడుతూ బాధగా.

"అబ్బే... అక్కర్లేదు.. అలాంటివి పెట్టుకోకండి" అన్నాడు కోదండపాణి.

అవధానిగారు తలదించుకున్నారు. ఇంటికి వచ్చిన అతిథికి కనీసం కాఫీ కూడా ఇయ్యలేకపోతున్నందుకు ఆయనకు బాధగా వుంది.

"మీ అబ్బాయి...."

కోదండపాణి మాటలు మధ్యలోనే ఆపేరు ఆయన.

"చచ్చిపోయాడు బాబూ..." అన్నారు.

"నాన్నా..." అంది గాబరాగా సుజాత.

"ఓ అయామ్‌సారీ..." అన్నాడు కోదండపాణి.

ఎవ్వరూ ఏం మాట్లాడలేదు.

"నేను రేపు వస్తాను...నా మెడికల్ కిట్ పట్టుకుని.. మిమ్మల్ని పూర్తిగా ఆరోగ్యవంతుడిని చేస్తాను" అన్నాడు కోదండపాణి.

"థాంక్యూ.." అంది సుజాత.

"మీరు ఏం చదువుకున్నారు!" అడిగేడు కోదండపాణి.

"డిగ్రీ చదువుతూ మానేశాను" అంది సుజాత.

"సరే వస్తాను... నమస్కారం..." అంటూ లేచి వెళ్ళిపోయాడు కోదండపాణి.

అతనివైపు ఆరాధనాపూర్వకంగా చూసింది సుజాత.

* * *

ఆమర్నాడు ఉదయం తన మెడికల్ కిట్‌తో వచ్చాడు కోదండపాణి.

అతని చేతిలో ఏదో పొట్లం కూడా వుంది.

సుజాతను పిలిచి—

"ఇదిగో... కాఫీ పొడి" అంటూ పొట్లం అందించాడు.

ఆమె అందుకోలేదు. అవధానిగారు కూడా—

"ఎందుకు బాబూ!" అన్నారు.

"ఏం లేదు... నిన్న తాగలేదు కదా... ఈ రోజు మీ ఇంట్లో కాఫీ తాగాలనిపించింది. అందుకే తెచ్చాను. అన్యథా భావించక తీసుకోండి" అన్నాడు.


అవధానిగారు మౌనం వహించారు.

"మీ కొడుకు తెచ్చాడనుకోండి" అన్నాడు.

"తీసుకో తల్లీ..." అన్నారు అవధానిగారు. సుజాత అందుకుంది.

"మంచి కాఫీ ఇయ్యండి" అన్నాడు కోదండపాణి.

"అలాగే..." అంటూ లోపలకు వెళ్ళిపోయింది సుజాత.



"మిమ్మల్ని పరీక్ష చేస్తాను. చొక్కా విప్పండి." అంటూ ఆయన్ని పరీక్ష చేసాడు కోదండపాణి. అప్పటికి ఏవో మందులుఇచ్చి.

"ఒకసారి నా డిస్పెన్సరీకి రండి. బ్లడ్, యూరిన్ కూడా టెస్ట్ చెయ్యాలి" అన్నాడు.

కాఫీ తెచ్చింది సుజాత.

దాన్ని తాగుతూ—

"అద్భుతంగా వుంది" అన్నాడు కోదండపాణి.

"దీనిది అమృతహస్తం బాబూ! వంట కూడా అమోఘంగా చేస్తుంది. హాయిగా భర్తతో కాపురం చేసుకోవలసిన వయసు.. నా కూతురై పుట్టిన ఖర్మానికి.. పెళ్ళి మాట ఎత్తకుండా ఈ ముసలి ప్రాణానికి సేవలు చేస్తోంది..." అన్నారు ఆయన.

"బంగారపు బొమ్మలా వుంది. ఆమెను ఎవరో ఒకరు తప్పకుండా పెళ్ళి చేసుకుంటారు. మీరేం దిగులు పెట్టు కోవద్దు. ఈ వయసులో మానసిక ఆందోళన మంచిది కాదు" అన్నాడు కోదండపాణి.

పేలవంగా నవ్వారు అవధానిగారు.

"సాయంత్రం వచ్చి ఒక ఇంజక్షన్ చేస్తాను. రేపు ఆయన్ని ఒకసారి నా హాస్పటల్‌కు తీసుకురా" అన్నాడు కోదండపాణి సుజాతతో.

"అలాగేనండీ..." అంది సుజాత.

* * *

పరీక్షలన్నీ ముగిశాకా అవధానిగారి రోగ నిర్ణయం చేశాడు కోదండపాణి. అదేమిటో బయటకుచెప్పలేదు. సుజాత కంగారుపడటం ఆయనకు ఇష్టం లేదు. రోజుకొకసారి వచ్చి ఇంజక్షన్, మందులు ఇస్తున్నాడు కోదండపాణి. అవధానిగారిలో కొంచెం ప్రోగెస్ కనిపిస్తోంది.

ఒకరోజు సుజాత కోదండపాణి హాస్పటల్‌కి వెళ్ళింది అప్పుడు సమయం సాయంత్రం నాలుగు గంటలు. ఆ సమయంలో అతని హాస్పటల్లో రష్ వుండదు. అయిదు గంటల నుంచి తొమ్మిదిగంటల దాకా ఊపిరి పీల్చుకోలేడు. అందుకే అతను అవధానిగారిని చూడడానికి వచ్చినా ఆ సమయంలోనే వస్తాడు.

"రా సుజాతా..." అన్నాడు కోదండపాణి ఆప్యాయంగా.

సుజాత వచ్చి కూర్చుంది.

"ఏమిటిలా వచ్చావు! నాన్నగారి ఆరోగ్యం బాగానే వుంది కదా..." అన్నాడు కోదండపాణి.

"మీ దయవల్ల ట్రీట్‌మెంట్ మొదలు పెట్టిన ఈ వారం రోజుల్లో మంచి మార్పు కనపడుతోంది. నేను వేరే పని మీద వచ్చాను" అంది సుజాత.

"ఏమిటది!"

"మా నాన్నగారి విషయంలో ఇంత శ్రద్ధ తీసుకుంటు న్నందుకు నేను కృతజ్ఞతలు చెప్పక తప్పదు. మీలాంటి మంచివారికి నేను మరొక శ్రమ ఇయ్యడానికి వచ్చాను"

"ఏమిటి"

"నాకు ఏదైనా ఉద్యోగం కావాలి... ఎలాంటిదైనా ఫరవాలేదు. ఎంత చిన్నదయినా నేను సిద్ధం. మీ కంటే ఆప్తులు లేరు. ఇతరులెవరితోనూ అంత చనువు లేదు నాకు. ఇల్లు గడవటం కష్టంగా వుంది. పదిరోజుల క్రితం నాన్న ఆరోగ్యం బాగోనప్పుడు అన్నయ్యకు ఉత్తరం రాశాను. అతను ఊళ్ళోలేడని ఆ ఉత్తరం ఇచ్చి వచ్చిన అబ్బాయి చెప్పాడు. ఆ తర్వాత దైవికంగా మీరు వచ్చి ఆదుకున్నారు కనుక ఆయన ఆరోగ్యం గురించి బెంగ తగ్గింది. కానీ...

"అన్నయ్యా... నీకు అన్నయ్య వున్నాడా!" ఆశ్చర్యంగా అన్నాడు కోదండపాణి.

"అవును. ఈ ఉళ్ళోనే వున్నాడు. ఆ రోజు నాన్నగారు కోపం కొర్దీ వచ్చిపోయాడని చెప్పారు" అంది సుజాత.

"కోపమా! ఎందుకు!"

అన్నగారి కులాంతర వివాహం గురించి వివరంగా చెప్పింది సుజాత.

"నాన్నకున్న ఆచార వ్యవహారాల పట్టింపువల్ల అన్నయ్య మాకు దూరం కావలసి వచ్చింది. అటు అమ్మాయికి న్యాయం చేసిన అన్నయ్యను తప్పు పట్టలేను. ఇటు సదాచార సంపన్నుడైన నాన్నకు నచ్చచెప్పలేను" అంది సుజాత బాధగా.

"మీ నాన్నగారికి తెలియకుండా మీ అన్నయ్య ఆర్థికంగా ఆదుకోవచ్చు కదా..." అన్నాడు కొదండపాణి.

"అన్నయ్య అలాగే చేస్తున్నాడు. కానీ ఈ మధ్య ఆఫీసు పని మీద ఊరికి వెళ్ళాడట. అందుకే ఇల్లు గడవటం కొంచెం కష్టం అయ్యింది. అన్నయ్యకు భారం కాకుండా నేనే ఏదన్నా ఒక చిన్న ఉద్యోగం సంపాదించుకుంటే ఇల్లు గడిచిపోతుంది కదా అని నా ఆశ... అందుకే మిమ్మల్ని అర్థించడానికి వచ్చాను" అంది సుజాత.

కోదండపాణి ఏదో ఆలోచిస్తూ వుండిపోయేడు.

"అన్యథా భావించవద్దు. మీకు తెలిసిన వాళ్ళకుచెప్తే పనికాకపోదు. ఆ నమ్మకం నాకుంది. దయచేసి ప్రయత్నించండి"

"సుజాతా! ఎంత మంచిదానివి నువ్వు. ఈ రోజుల్లో కన్నవారి కోసం ఇంతగా ఆరాటపడేవారు చాలా అరుదు" అన్నాడు.

సుజాత పేలవంగా నవ్వి ఊరుకుంది.

"సుజాతా... నీకు ఏదో ఒక ఉద్యోగం చూపించడం నాకు అంత కష్టమైన పనికాదు. కానీ. ఇప్పుడు మీ నాన్నగారి పరిస్థితి ఎలా వుందంటే... ఎవరో ఒకరు అన్ని వేళలా ఆయన్ని కనిపెట్టుకుని వుండాలి. కనుక నువ్వు ఉద్యోగం చెయ్యలేవు" అన్నాడు కోదండపాణి.

సుజాత ముఖంలో దిగులు పేరుకుంది.

"నువ్వేం విచారించకు. మీ అన్నయ్యను ఒకసారి నాకు పరిచయం చెయ్యి. అతనికి నేను నచ్చచెప్తాను. ఇల్లు గడవ డానికి ఏ సమస్యా లేకుండా చేస్తాను" అన్నాడు కోదండపాణి.

"అన్నయ్య చాలా మంచివాడు. అతనికి విడిగా చెప్పవ ల్సిన అవసరం లేదు" అంది సుజాత.

"మరి కొన్నాళ్ళు వేచి చూద్దాం. మీ నాన్నగారి ఆరోగ్యం మరింత మెరుగు అయ్యాక నీకు తప్పకుండా ఉద్యోగం ఇప్పిస్తాను" అన్నాడు కోదండపాణి.

"థాంక్యూ" అంటూ లేచింది సుజాత.

ఆమెను మెట్లదాకా సాగనంపడానికి వచ్చాడు కోదండపాణి.

సరిగ్గా అప్పుడే రోడ్డు మీంచి వెళ్తూ మార్కండేయుడు కనిపించాడు.



షష్టిపూర్తి

మంత్రిగారి భార్య భర్తతో "అదేమిటండీ. అరవయ్యేళ్ళు నిండడానికి మీకు యింకా రెండేళ్ళున్నాయి కదా. అప్పుడే షష్టిపూర్తి ఉత్సవాలని పేపర్లో ప్రకటించారేంటి?" అని అడిగింది.

"చాల్లే నోర్మూయ్యవే. ఇంకా రెండేళ్ళల్లో ఈ పదవి ఉండేనా ఊడేనా. అదేదో ఇప్పుడే ఘనంగా చేయించుకుందాం" చెప్పారు మంత్రిగారు.

—శేషగిరి (కొలనుపాక)

ద్విభాష్యం రాజేశ్వరరావు
దేవుడే రక్షించాలి
అతి త్వరలో



ఎన్నిక

పార్లమెంటుకి ఎన్నికలు జరుగుతున్నాయి.

"మనందరం గూండాఅయిన ఆ గండయ్యను ఓట్లు వేసి గెలిపిద్దాం" అన్నాడు నారాయణ.

"అదేంటి వాడికా ఓట్లేసేది" ఆశ్చర్యంగా అన్నారు అక్కడివారు.

"అవును.వాడు గెలిస్తే ఎంచక్కా ఢిల్లీలో పోయి కూర్చుంటాడు. మన వూరి మొఖం కూడా చూడడు. అప్పుడు మనం హాయిగా ఉండొచ్చు" చెప్పాడు నారాయణ.

—పి. వినయ్‌కుమార్ (విజయనగరం)

"అన్నయ్యా" అని పిలిచింది.

"సుజాతా... ఇక్కడున్నావు ఏమిటి!" అంటూ దగ్గరకు వచ్చాడు మార్కండేయుడు.

"ఇతనే మా అన్నయ్య..." అంటూ పరిచయం చేసింది కోదండపాణికి.

కోదండపాణి గురించి చెప్పింది.

"థాంక్యూ" అన్నాడు మార్కండేయుడు కోదండపాణికి షేక్‌హేండ్ ఇస్తూ.

చిరునవ్వు నవ్వేడు కోదండపాణి.

"లేదండీ... నాన్నగారి గురించి డైరెక్టుగా శ్రద్ధ తీసుకోలేను. అందుకే భగవంతుడు మిమ్మల్ని పంపించాడు కాబోలు. మీ ఋణం తీర్చుకోలేను. మీరు చేసే ట్రీట్‌మెంట్ ఖర్చు నేను భరిస్తాను" అన్నాడు మార్కండేయుడు.

"వద్దు. ఆయన మీకు నాన్నగారు అయితే నాకు మా నాన్నగారి స్నేహితులు" అన్నాడు కోదండపాణి.

"అన్నయ్యా! ఊర్నించి ఎప్పుడు వచ్చావు!" అడిగింది సుజాత.

"నిన్న సాయంత్రం వచ్చానమ్మా! ఈ రోజు ఏదో రకంగా నిన్ను కలిసి నాన్నగారి గురించీ, ఇంటి పరిస్థితి గురించీ అడగాలనుకున్నాను. ఇంతలో నువ్వే కలిశావు" అన్నాడు మార్కండేయుడు.

"నాన్నగారి ఆరోగ్యం మీద బెంగతో నీకు ఉత్తరం రాశాను. నువ్వు ఊరికి వెళ్ళావని తెలిసి నిరాశ పడ్డాను. ఆ తర్వాత దేముడు పంపినట్లుగా ఈయన వచ్చారు" అంది సుజాత.

"మార్కండేయులుగారూ? అన్యథా భావించకండి. ఈ సమయంలో ఇంటిని మీరే ఆదుకోవాలి. పెద్దవారుగా ఆయనకుపట్టింపులు ఉండటం సహజం. ఇంట్లో కొన్ని సామాన్లు నిండుకున్నాయని ఉద్యోగం వెయ్యడానికి సిద్ధపడింది ఈ సుజాత" అన్నాడు కోదండపాణి.

"సుజాతా..." అన్నాడు ఆశ్చర్యంగా మార్కండేయుడు.

"మీ సలహా తప్పుగా భావించే ప్రసక్తి లేదు. నేను చేస్తున్నది అదే. అనుకోకుండా ఊరికి వెళ్ళడంతో ఈ పరిస్థితి వచ్చింది. సుజాత అభిమానపడకుండా నా భార్య దగ్గరకు వెళ్ళి వుంటే ఆమె తప్పక డబ్బు ఇచ్చి వుండేది. ఇలాంటి పరిస్థితి ఇక ముందు రాదు" అన్నాడు మార్కండేయుడు.

"పదమ్మా... వస్తాను సార్" అంటూ సుజాతతో పాటు రోడ్డు ఎక్కాడు మార్కండేయుడు.

దారిలో కావాల్సిన సామాను అంతా కొని రిక్షాలో సుజాతను ఇంటికి పంపేడు మార్కండేయుడు.

* * *

ఒక నెలరోజులు గడిచిపోయాయి. అవధానిగారి పరిస్థితి ఒక్కొక్కరోజు మెరుగ్గానూ, ఒక్కొక్కరోజు తరుగ్గానూ వుంటోంది. అందుకు కారణం కోదండపాణికి అంతుపట్టడం లేదు. ఆయనచేత మందులు క్రమం తప్పకుండా మింగిస్తూ వుంది సుజాత.

"ఆయనే మానసికంగా బెంగ పెట్టుకుని క్షీణించిపోతున్నారు. అందువల్లనే మందులు అంతగా పనిచేయడంలేదు. నేను కాక మరే డాక్టరు అయినా ఇంతకంటే మంచి మందులు ఇయ్యలేడని ఘంటాపదంగా చెప్పగలను. ఆయన ఆ బెంగ మానేవరకూ ఈ మందులు అంతగా పనిచేయకపోవచ్చు" అన్నాడు కోదండపాణి.

సుజాత బాధపడింది.

"అన్నయ్య ఆయన్ని ఎదిరించడమే ఆయన బెంగకు కారణం. ఊహించని రకంగా ఆయన దెబ్బ తినడంతో ఇలా అయిపోయారు" అంది సుజాత.

అవధానిగారికి ఇప్పుడు ఇంటి విషయాలు ఏమీ పట్టడం లేదు. ఏ వస్తువుందో, ఏది లేదో.. ఇల్లు ఎలా గడుస్తుందో... అంతా మరిచిపోయారు. మార్కండేయుడు పరోక్షంగా ఇల్లు నడుపుతున్న సంగతి ఆయన ఎరుగరు.

ఒకరోజు ఉదయం ఆయన ముఖం కడుక్కుంటూ గుండెలుపట్టుకుని తూలిపడిపోయారు. గాబరాగా సుజాత ఆయన్ని లేవదీసి మంచం మీద పడుకోబెట్టింది. ఆయనకు బలవంతంగా ఇన్నిపాలు తాగించింది. ఆ తర్వాత ఆయన కళ్ళు మూసుకుని పడుకున్నారు.

ఆయన్ని అలాగే వదిలి, పక్కింటి కుర్రాడి ద్వారా కోదండపాణికి కబురు పెట్టింది.

కోదండపాణి వచ్చి ఆయన్ని పరీక్షచేసి రెండు ఇంజక్షన్లు ఇచ్చాడు.

అవధానిగారు అలాగే మగతగా నిద్రలోకి జారుకున్నారు.

"పాణిగారూ..." అంది ఆత్రంగా సుజాత.

"ఫరవాలేదు. ఒక గంట సేపు ఇక్కడే వుంటాను. ఆ తర్వాత అవసరం అనుకుంటే మరొక ఇంజక్షన్ ఇస్తాను. నువ్వేం కంగారుపడకు" అన్నాడు కోదండపాణి.

సుజాతకు ఎందుకో భయం భయంగానే వుంది.

"సుజాతా! కాఫీ కూడా తాగకుండా వచ్చాను. కొంచెం కాఫీ ఇయ్యి." అన్నాడు కోదండపాణి.

అతను ఆ చనువు ఎప్పుడో సంపాదించుకున్నాడు ఆ ఇంట్లో.

"అలాగే..." అంటూ లోపలకు వెళ్ళి మరొక రెండు నిముషాల్లో కాఫీ కప్పుతో వచ్చింది. అందుకుని తాగబోతూ—

"మరి నీకో!" అన్నాడు.

"అక్కర్లేదు. మీరు తాగండి" అంది సుజాత.

"అలా కాదు. మరొక కప్పు తెచ్చుకో... ఫిఫ్టీ ఫిఫ్టీ" అన్నాడు.

"అబ్బేబ్బే... ఎందుకు!" కొంచెం కంగారుపడింది.

"ఫరవాలేదు... తెచ్చుకో... నా ముచ్చట చెల్లించు" అన్నాడు.

అతని పక్కగా మంచంమీద పడుకుని వున్న తండ్రి వైంకబెరుగ్గా చూసింది సుజాత.

"ఫరవాలేదు. మరొక గంట దాకా ఆయన లేవరు" అన్నాడు కోదండపాణి.

లోపలకు వెళ్ళి మరొక ఖాళీ కప్పు తెచ్చింది.


దాన్ని అందుకుని అందులో కొంచెం కాఫీ పోశాడు కోదండపాణి.

అతని పక్కగా మరొక కుర్చీలో కూర్చుని కాఫీ తాగింది.

కోదండపాణి కాఫీ తాగేకా రెండు కప్పులూ లోపల పెట్టి వచ్చి తండ్రి పక్కగా కోదండపాణికి ఎదురుగా కూర్చుంది సుజాత.

"సుజాతా... నిన్నొక విషయం అడగాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నాను... " అన్నాడు కోదండపాణి.

"నన్నా... ఏమిటి" ఆశ్చర్యపోయింది సుజాత.



"నువ్వు నాకు బాగా నచ్చావు. మా ఇంట్లో నా మాటకు ఎదురు చెప్పరు. నిన్ను పెళ్ళి చేసుకోవాలని వుంది. నీకు అంగీకారమేనా!" అన్నాడు.

సుజాత కళ్ళు మిలమిల మెరిశాయి. అంతలోనే సిగ్గుతో వాలిపోయాయి.

"మనస్ఫూర్తిగా చెప్పు. నువ్వు అంగీకరిస్తే నా అంత అదృష్టవంతుడు ఎవ్వరూ వుండరని అనుకుంటాను. ఏ ముహూర్తంలో నీతో నాకు పరిచయం అయ్యిందో తెలియదు కానీ నీ అందం స్వచ్ఛమైన చిరునవ్వు, సత్ప్రవర్తన నన్ను బాగా ఆకర్షించాయి. నిజం చెప్తున్నాను. నువ్వు కాదంటే నేను బ్రతకలేను. చెప్పు సుజాతా... నీకు అంగీకారమేనా!... మా అక్క, బావ నీ విషయంలో అంగీకారం తెలిపారు" అన్నాడు కోదండపాణి.

సుజాత మనసులో ఆనందతరంగాలు ఉవ్వెత్తున లేచాయి.

"అది... అది నా అదృష్టం... మీకు సహధర్మచారిణి కావడం అంటే ఏ జన్మలోనో గొప్ప పుణ్యం చేసుకుని వుండాలి నేను... లేమిలో పుట్టిన నన్ను.. మీరు ఉద్ధరిస్తున్నారు" అంది మెల్లిగా సిగ్గుపడుతూ.

"అదేం కాదు. నీ ప్రవర్తన నాకు బాగా నచ్చింది. తండ్రిపై నీకున్న ప్రేమానురాగాలు, కుటుంబాన్ని ఆదుకోవడం కోసం ఉద్యోగం చేయడానికి సిద్ధపడిన నీ త్యాగం ఆ రోజే నిర్ణయించుకున్నాను. ఈ రోజు ధైర్యం చేసి అడిగాను. నీ అంగీకారం విని ఆనందిస్తున్నాను" అన్నాడు కోదండపాణి.

"మీరు మా ఇంట్లో సంతోషాన్ని కలిగించడానికే వచ్చారు. నాన్నగారిని ఆదుకున్నారు. ఇప్పుడు నాకు అదృష్టాన్ని ప్రసాదిస్తున్నారు" అంది సుజాత.

"కానీ... కానీ... ఒక విషయం... దాన్ని విని నువ్వు నీ నిర్ణయం మార్చుకోవు కదూ..." అన్నాడు కోదండపాణి అర్థిస్తూ.

"ఏమిటి!"

"నేను... నేను. పంకజం తమ్ముడిని... మీ అన్నయ్యకు బావమరిదిని..."

నెత్తిమీదపిడుగులు పడినట్లు వణికిపోయింది సుజాత.

ఆ కొత్త విషయం ఆమెను బాగా కలవరపెట్టింది.

ఆమె శరీరం రోమాంచితం అయ్యింది.

"మీరు...మీరు నిజమే చెప్తున్నారా! నాతో పరిహాసం ఆడటం లేదు కదా..." ఆమె కంఠంలో వణుకు.

చిన్నగా మూలిగేడు కోదండపాణి.

"లేదు... ఆ రోజు మీ నాన్నగారికి ఒంట్లో బాగోలేదని చెప్తూ మీ అన్నయ్యకు ఉత్తరం రాశావు. మీ అన్నయ్య ఊళ్ళో లేకపోవడం వల్ల ఆ ఉత్తరం వదిన తీసుకుంది. ఆ సాయంత్రం అక్కయ్య దగ్గరకు వెళ్తే ఆ ఉత్తరం చూపించింది పంకజం అక్కయ్య. మీ నాన్నగారి ఆరోగ్యం బాగోలేదని వదిన విచారించింది. ఆమె నాకొక ఉపాయం చెప్పింది. ఆయనకు వైద్యం చేయించడం తన బాధ్యత అనుకుంది. అందుకే నన్ను పంపించింది. కట్టుకథ కల్పించి మీ నాన్నగారి దగ్గరకు చేరి వైద్యం చేస్తూ నా నైతిక బాధ్యత నిర్వహించాను. నిజం చెప్తే మీ నాన్నగారు వైద్యం చేయించుకోరు. ఈ వ్యవహారంలో డైరెక్టుగా మీ అన్నయ్య కల్పించుకున్నా ఆయన అగ్గిరాముడై పోతారు. మీ నాన్నగారి గురించి నువ్వు పడుతున్న ఆవేదన, మీ అన్నయ్యకు వున్న బాధ్యత నా చేత ఇలా నాటకం ఆడించాయి. ఒక రోజు నువ్వు నా హాస్పిటల్‌కి వచ్చినప్పుడు ఈ విషయం అప్పట్లో చెప్పాలని అనిపించకపోవడంతో ఒకరినొకరం ఎరగనట్లుగా మీ అన్నయ్య, నేను సంభాషించుకున్నాం. నిన్ను పెళ్ళి చేసుకోవాలన్న అభిప్రాయం కలిగేక అక్కకు, బావకు చెప్పాను. వాళ్ళు అంగీకరించారు. మిగిలిందల్లా నీ అంగీకారం. నేను నీకంటే తక్కువ కులానికి చెందుతాను. ఆ విషయం తెలిశాక ఇందాకటి నీ నిర్ణయంలో మార్పు వుండదని ఆశించనా!" అన్నాడు కోదండపాణి.

సుజాత మనసు మొద్దుబారిపోయింది.

గుండెల్లో సుడిగుండాలు సుళ్ళు తిరిగాయి.

ఆ నిజాన్ని అంగీకరించడానికి కొంత సమయం పట్టింది.

తండ్రి ఛాందసం గురించి తెలిసి, ఆయన్ని ఒప్పించలేరు గనుక ఈ నాటకం ఆడి ఆయన ఆరోగ్యం బాగు చేస్తున్న అమృతమూర్తి. వదిన కూడా ఎంత మంచిది?

కోదండపాణి మంచితనానికి తను అతనిపై ఇష్టాన్ని పెంచుకుంది.

కానీ అతను తనకు అందరాని ఎత్తులో వుంటాడని సరిపెట్టుకుంది. ఈరోజు అతను తనను కోరగానే అందుకే సంతోషంతో అంగీకరించింది.

ఇప్పుడు ఈకులం పేరుతో అతన్ని దూరం చేసుకోవడమా?

అతను మంచివాడనీ, దయాసముద్రుడనీ అన్న విషయంలో సందేహం లేదు.

తనంటే అతను ఇష్టపడుతున్నాడు. తను కాదనాలా!

"చెప్పు సుజాతా.." అన్నాడు కోదండపాణి దీనంగా.

స్థిరంగా అంది సుజాత.

"మీరు ఏ కులంవారైనా ఇందాకటి నా నిర్ణయంలో మార్పు లేదు. మిమ్మల్ని పెళ్ళి చేసుకుందుకు నాకు ఏ అభ్యంతరం లేదు"

కోదండపాణిలో ఆనందం వెల్లివిరిసింది.

"థాంక్యూ సుజాతా.. థాంక్యూ" అన్నాడు.

మగత నిద్రలో వున్న అవధానిగారికి ఈ సంభాషణ అంతా వినపడుతూనే వుంది. పూర్తిగా నిద్రరాక, మెలుకువ వచ్చి మాట్లాడలేక ఆ మాటలు వింటూ వుండిపోయేరు.

"వద్దు.. వద్దు సుజాతా..." అంటూ ఆయన పెదవులు అస్పష్టంగా గొణిగాయి. ఆ మాటలు ఎవ్వరికీ విన్పించలేదు.

ఆయనకు ఒకటే అర్థం అయింది.

కొడుకు నడిచిన దారిలోనే కూతురు నడవబోతోంది.

ఇప్పటికే తలవంచుకున్న తను... ఇక ముందు తల నరుక్కోవాలి.

ఆయనలో ఆవేశం కట్టలు తెంచుకుని ప్రవహించింది.

ఉద్వేగపు తరంగాలు ఆయన బలహీనమైన గుండెను బలంగా తాకాయి.

ఆయన నిద్రలో వున్నారనుకుని ఆయన ముందే ఆ పచ్చి నిజం చెప్పడం కోదండపాణి చేసిన పొరపాటు..

గట్టిగా ఒక్కసారి మూలిగేరు అవధానిగారు.

ఆయన గుండె ఆగిపోయింది. అందుకు కారణం కూతురి వల్ల తగిలిన షాక్.

ఆయన మూలుగుకి ఆశ్చర్యపోయి ఆయన్ని తాకి చూశాడు కోదండపాణి.

గాబరాగా ఆయన్ని పూర్తిగా పరీక్ష చేశాడు.

"ఓ మైగాడ్!" అనుకున్నాడు.


"ఏ... ఏమైంది!"

తలదించుకున్నాడు కోదండపాణి.

మెడదాకా వున్న దుప్పటీని పూర్తిగా తలమీదుగా కప్పేశాడు.

ఘొల్లుమంది సుజాత.

ఆ కుటుంబంలో అందరూ సనాతన సాంప్రదాయ సదాచార సర్వ్రదష్టలే. ❀




గొప్పలు

"మా ఊళ్లో తవ్వకాలు జరుపగా పురాతన వస్తువులతోపాటు వైరు ముక్క కూడా దొరికింది. దీన్ని బట్టి చూస్తే అప్పుడే మా ఊళ్ళో టెలిగ్రాఫ్ ఉండేదని తెలుస్తోంది" చెప్పాడు గోపాలం.

"మా ఊళ్ళో తవ్వితే ఒక్కవైరు ముక్కకూడా దొరకలేదు. దీన్నిబట్టి అప్పుడే మా ఊళ్ళో వైర్‌లెస్ వుండేదనీ తెలుస్తోంది" అన్నాడు ఆనందం.

—సిరిసిల్లా రషీద్ శ్రీక్‌